**గౌరవనీయ శ్రీ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి**

**సివిల్ మిస్లేనియస్ అప్పీల్ నంబరు . 29/2015**

**తేదీ 11.02.2015**

**వీరి మధ్య:**

సిరగం గంగీ రెడ్డి మరియు 4 ఇతరులు

**... అప్పీలుదారులు**

**మరియు**

సిరగం ఉత్తమ రెడ్డి మరియు 43 ఇతరులు

**... ప్రతివాదులు**

అప్పీలుదారుల తరపు న్యాయవాది : మిస్టర్ ఓ. మనోహర్ రెడ్డి

ప్రతివాదుల తరపు న్యాయవాది : శ్రీమతి టి. వి. శ్రీదేవి

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: –

**తీర్పు:**

నాలుగో అదనపు జిల్లా జడ్జి (ఎఫ్టిసి ) అనంతపురము. ఐ.ఏ. నంబర్ 478/2013 (ఓ.ఎస్. నెంబర్ 64/2013) లో 28.11.2014 న వెలువరించిన ఉత్తర్వుల పైన ఈ సివిల్ మిస్ లేనియస్ అప్పీలు దాఖలైనది.

అప్పీలుదారుల పైన పేర్కొనబడిన వ్యాజ్యాన్ని దావా షెడ్యూల్ ఆస్తి హక్కు ప్రకటన కోసం మరియు తమ ఆధీనములో ఉన్న దావా షెడ్యూల్ ఆస్తి విషయములో జోక్యము చేసుకోకుండా ప్రతివాదులను నిరోధించెందుకు శాశ్వత నిషేదాజ్ఞ ఉత్తర్వులు కోరుతూ దాఖలు చేశారు.

వ్యాజ్యం తో పాటుగా వారు తాత్కాలిక నిషేదాజ్ఞ ఉత్తర్వులు కోరుతూ ఐ.ఏ. నెం 478/2013 ను దాఖలు చేశారు.అప్పీలుదారుల అభ్యర్ధన ఈ విధంగా ఉంది. దావా "ఏ " షెడ్యూల్ ఆస్తులు తమ పూర్వీకుల ఆస్తులు : ప్రతివాదుల పూర్వులు

సదరు ఆస్తులను తమ పూర్వీకులు అనుభవించనీయకుండా ఆటంక పరుస్తుండడంతో తమ పూర్వీకులు ఓ.యస్.నంబరు 29/79 అనంతపురం సబ్ కోర్ట్ లో దాఖలు చేశారని ఆ తర్వాత సదరు దావా కదిరి సబ్ కోర్ట్ కు మార్చబడి ఓ.యస్.నంబరు. 19/84 గా తిరిగి నెంబరైనదని: ఆస్తులను సంబంధించి పూర్వ విభజన ఉండడం వల్ల అందులోని వాదులు ఆస్తుల విభజనకు అర్హులు కారని సదరు దావా కొట్టివేశారు "ఆ ఉత్తర్వులు సవాలు చేస్తూ అప్పీలుదారుల పూర్వీకులు అప్పీలు దాఖలు చేశారు : విభజన కోసం వ్యాజ్యం దాఖలు చేసే కన్నా ఆ అప్పీలుదారులు ఆస్తి హక్కు ప్రకటన కోసం వ్యాజ్యం దాఖలు చేయాల్సిందని ఈ కోర్టు అభిప్రాయ పడుతూ అప్పీలు కొట్టివేసింది.అందువల్ల, అప్పీలుదారులు తాత్కాలిక నిషేధ ఉత్తర్వు దరఖాస్తుతో పాటు పైన పేర్కొన్న దావాను దాఖలు చేశారు.

యాజమాన్య హక్కు ప్రకటన మరియు దావా షెడ్యూల్ ఆస్తుల స్వాధీనము సమర్ధించే విషయములో అప్పీలుదారులు 01-12-1933,05-02-1957 మరియు 30-01-1965 తేదీలతో ఉన్న విభజన దస్తావేజుల పైన ఆధారపడ్డారు. అప్పీలుదారులు దాఖలు చేసిన దరఖాస్తును ప్రతివాదులు నిరోధించారు.పైన పేర్కొన్న ఉత్తర్వు ల ప్రకారం, దిగువ కోర్టు దానిని కొట్టివేసింది.

దిగువ కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము ఇరు పక్షాల వాదనల విచారణ అనంతము, అప్పీలుదారులు మధ్యంతర నిషేధాజ్ఞ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నందు వల్ల, వారు దావా దాఖలైన తేదీ నాటికి దావా షెడ్యూల్ ఆస్తులు తమ స్వాధీనములోను, అనుభవములోను ఉన్నాయని నిరూపించగలగాలి, కానీ వారు తమ వాదనను సమర్ధించడానికి ఎలాంటి లిఖిత సాక్ష్యాన్ని దాఖలు చేయలేదని కోర్టు అభిప్రాయపడినది.

అప్పీలుదారుల తరపున విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ ఓ. మనోహర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ దావాలో భాగమైన 15 అంశాలు ఉన్న పత్రాలతో కూడిన జాబితాను కోర్టు దృష్టికి తీసుకువచ్చాడు.ఆ జాబితాలోని సీరియల్

నంబర్లు.1 నుండి 10 వరకు కంప్యూటర్ లో (గణనయంత్రం) టైపు చేసినవి అయితే సీరియల్ నంబర్లు 11 నుండి 15వరకు చేతి రాతలో ఉన్నాయి.విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ దావాతో పాటుగా దాఖలు చేసే పత్రాలను మధ్యంతర దశలో ఎగ్జిబిట్స్ గా నమోదు చేసే పద్ధతి లేదని, అయినప్పటికి వ్యాజ్యకాలీన దరఖాస్తుల (ఇంటర్ లాకేటరి అప్లికేషన్) నిర్ధారణకి కోర్టు ఆ పత్రాలలోని సమాచారాన్ని ఉపయోగించుకోవచ్చు.

ప్రతివాదుల తరపున విద్యావంతురాలైన న్యాయవాది శ్రీమతి టి.వి. శ్రీదేవి వివరణ ఇస్తూ అప్పీలుదారులు పత్రాలేమైనా దాఖలు చేశారో లేదోనన్న విషయంలో తనకు ఎలాంటి సమాచారం లేదని కోర్టుకు నివేదించింది.

సాధారణంగా, వ్యాజ్యంలో దాఖలైన పత్రాలకి విచారణ సమయంలో సాక్షుల ద్వారా లాంఛనప్రాయంగా మార్క్ చేయబడతాయి.ఎలాగైనా,అమలులో ఉన్న సంప్రదాయం మరియు వాడుక ప్రకారం, దావాలో ఇరుపక్షాలు దాఖలు చేసిన పత్రాలు కోర్టు నిర్ధేశించిన ప్రకారం, వ్యాజ్య కాలీన దరఖాస్తులు పరిశీలించడానికి వాటిని ఎక్స్ బిట్స్ గా గాని,అనెక్సర్స్ (అనుబంధాలు) గా గాని నమోదు చేయడం జరుగుతుంది. ఒకవేళ అప్పీలుదారులు పత్రాలేమైనా దావాతోపాటు దాఖలు చేసి ఉంటే, గనక, ఐఏను పరిష్కరించే సమయంలో దిగువ కోర్టు వాటిని పరిశీలించకపోవడంలో నాకెలాంటి ఔచిత్యమూ కనిపించడం లేదు.పైన ఉదహరించిన వివరాలు మరియు పరిస్థితుల దృష్ట్యా, కేసు తాజా విచారణ కోసం దిగువ కోర్టుకు తిప్పి పంపాల్సిందిగా ఆదేశించడమైనది.అప్పీలుదారులు వ్యాజ్యంతో పాటుగా దాఖలు చేసినట్లుగా పేర్కొన్న పత్రాల పైనా దిగువ కోర్టు సముచిత రీతిలో మార్క్ నమోదు చేసి వాటిని పరిశీలించవలసిందిగా ఆదేశించడమైనది. అదే విధంగా, ఈ ప్రక్రియలో భాగంగా ప్రతివాదులు ఏవైనా పత్రాలు దాఖలు చేసి ఉండినట్లయితే దిగువ కోర్టు వాటిని కూడా పరిశీలించాలి.

ఆ ప్రకారంగా వివేకవంతుడైన నాలుగో అదనపు జిల్లా జడ్జి (ఎఫ్.టి.సి) అనంతపురం కోర్టులోని ఐ.ఏ నంబరు.478/2013 (ఓ.యస్.

నంబరు.64/2013)లోని ఉత్తర్వులు రద్దు పరచడమైనది.దిగువ కోర్టు ఇరుపక్షాల వాదనలు మరియు ఇరుపక్షాలు సమర్పించిన లిఖితపూర్వక పత్రాల సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత, ఈ ఉత్తర్వులు అందిన తేదీ నుండి రెండు నెలల లోపల ఐఎలో మరల తాజాగా ఉత్తర్వులు వెలువరించాల్సిందిగా ఆదేశించడమైనది.

ఫలితంగా, అప్పీలుదారులు తాత్కాలిక నిషేధ ఉత్తర్వులు కోరుతూ దాఖలు చేసిన సి.యం.ఏ. యం.పి.నంబరు.41/2015 ను వ్యర్ధంగా పరిగణిస్తూ యధా ప్రకారం పరిష్కరించడమైనది.

న్యాయమూర్తి, సి.వి. నాగార్జున రెడ్డి

తేదీ. 11 ఫిబ్రవరి, 2015